## జానపద కళాకారుడు కొంకుల్ల ఎల్లయ్యకు
# పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ పురస్కారం

**సిద్దిపేట రూరల్, మార్చి 25, ప్రభాతవార్త:** తెలంగాణ జానపద అశ్రిత కళారూపాల్లో ఒకటైన గోత్రాల కళాకారుడు కొంకల్ల ఎల్లయ్యకు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ పురస్కారం లభించింది. వివిధరంగాలలో విశేష కృషి చేసిన వారికి ప్రతి ఏటా ప్రతిభ పురస్కారలతో సత్కరిస్తుంది. ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్‌కు చెందిన జానపద కళాకారుడు కొంకుల్ల ఎల్లయ్యను ఎంపిక చేసింది. ఈనెల 28న హైదారాబాద్‌లోని యూనివర్శిటీలో ఎల్లయ్య పురస్కారం సత్కరించి రూ.20,116 నగదు అందజేయడం జరుగుతుంది. ఎల్లయ్యకు పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ పురస్కారం లభించిన సందర్భంగా తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, వెన్నల సాహితి సంగమం సిద్దిపేట అధ్యక్షులు వంగర నరసింహ్మారెడ్డి,ప్రధాన కార్యదర్శి పర్కపల్లి యాదగిరి, వంగా గాలిరెడ్డి, అశోక్ రాజు, మహిపాల్, పిడిశెట్టి రాజు, మహేందర్, ఏసురాజు, కవులు, కళాకారులు, రచయితలు అభినందించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నేడు దత్తగిరి ఆశ్రమానికి పాదయాత్ర పల్లకి సేవ

**ఝరాసంగం, మార్చి 27, ప్రభాతవార్త:** దత్తగిరి మహారాజ్(పెద్దప్ప) 45వ వార్షిక అమరతిథిని పురస్కరించుకుని ఈ నెల 21న మనూర్ మండ లంలోని బెల్లాపూర్‌లో దత్తగిరి ఆశ్రమం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ ఈ నెల 26న సాయంత్రం మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమానికి చేరుకుంటుంది. మంగళవారం జహీరాబాద్‌లోని కైలాసగిరి ఆలయంలో పూజలు నిర్వహించి అల్లీపూర్, దత్తగిరి కాలనీ, రం జోల్, పస్తాపూర్, మాచ్‌నూర్ గ్రామాల మీదుగా బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమానికి పాదయాత్ర చేరుకుంటుంది. 27న దత్తగిరి ఆశ్రమంలో ఉదయం 5.30 గంటలకు స్వామివారికి మేలుకొలుపు, 6గంటలకు ప్రభాత సంకీర్తన, 7 గంటలకు నిత్యపూజలు,10 గంటలకు శ్రీదత్తహోమం, మధ్యాహ్నం 3గంటలకు శ్రీవారిపాదుకలకు ఏకాదశ సంగీత రుద్రాభిషేకం, సాయంత్రం 5.30 గంటలకు శ్రీ పార్వతిపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం, ప్రసాద వితరణ ఉంటాయని ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్(అప్పగారు), మహంత్ డాక్టర్ సిద్దేశ్వరనందగిరిమహారాజ్ తెలిపారు. సాయంత్రం 7గంటలకు పార్వతిపరమేశ్వర నాటకం, 8గంటలకు విశ్వమానవ ధర్మఆధ్యాత్మిక ఉపన్యాసాలు, 9 గంటల నుంచి సంగీత దర్బార్ ఉంటాయన్నారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో హోలీ జరుపుకుంటున్న పోలీసులు

## ఘనంగా పోలీసుల హోలీ సంబరాలు

**సంగారెడ్డి టౌన్, మార్చి 25, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసులు హోలీ వేడుకాలను ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి స్వయంగా పాల్గొని సిబ్బందితో కలిసి పండగను పసందుగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి రూపేష్ చెన్నూరి మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా, ఆనందోత్సవాలతో హోలీని జరుపుకునేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు రాత్రి పగలు తేడా లేకుండా పెట్రోలింగ్ నిర్వహించినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎ సంజీవరావు, సంగారెడ్డి డిఎస్పి సత్యయ్యగౌడ్, పట్టణ ఇన్‌స్పెక్టర్ యన్ భాస్కర్, ఆర్ఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌బి ఎస్ఐ యాదవ రెడ్డి, ఆర్ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటేలో నీరజ్‌కు బ్లాక్ బెల్ట్



నీరజ్‌కు బ్లాక్ బెల్ట్‌ను అందచేస్తున్న దృశ్యం

**పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్‌పూర్ గ్రామానికి చెందిన నీరజ్ కరాటేలో బ్లాక్‌బెల్ట్ సాధించాడు. రాష్ట్రంలోని ఆయా జిల్లాలకు చెందిన 50మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్ పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీ పరీక్షలకు నిర్వహకులుగా రింగ్జుకి మాస్టర్ నగేష్, నవీన్ మిథున్ లావణ్యలు ఎగ్జామినర్స్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. నీర్ 5 సంవత్సరాలుగా మెదక్ గుల్షన్ క్లబ్‌లో మాస్టర్ దినకర్ వద్ద కరాటేలో శిక్షణ అందుకుంటున్నాడు. కరాటేపోటీల్లో మంజుల, శ్రీనివాస్ దంపతుల కుమారుడు నీరజ్ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకాలు అందుకున్నాడు. బ్లాక్ బెల్ట్ అందుకున్న నీరజ్‌ను గ్రామస్థులు అభినందించారు.

## చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఎఫ్‌డిసి చైర్మన్, ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డిని సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. చైర్మన్‌గా నియమాకం అయిన తర్వాత తొలి మారు గిరిధర్‌రెడ్డి జహీరాబాద్‌కు రావడంతో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోహీర్ మండల జడ్పీటిసి సభ్యులు జి రాందాస్, కాంగ్రెస్ నాయకులు, ఎంపిటిసి సభ్యులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఎఫ్‌డిసి చైర్మన్ గిరిధర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# కాంగ్రెస్ గెలుపుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

### రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పార్లమెంట్‌కు పంపితే రాష్ట్ర అభివృద్ధి చేసుకునేందుకు సాధ్యపడుతుందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణంలో మాజీ మంత్రి ఆగమ చంద్రశేఖర్, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్‌లతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే అభివృద్ధి చేసుకోవడం సులభతరం అవుతుందన్నారు. బిజెపి అభ్యర్థి బిబి పాటిల్‌కు తెలంగాణ రాష్ట్రంతో ఎలాంటి సంబంధం లేదని, బిబి పాటిల్ ఏ నాడూ ఉద్యమం చేయలేదని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం కొరకు ఎంపి హోదాలో సురేష్‌శెట్కార్ తమతో కలిసి పార్లమెంట్‌లో పోరాటం చేశారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు జహీరాబాద్ పార్లమెంట్‌పై ఎలాంటి అవగాహన లేదని విచారం వ్యక్తం చేశారు. -హామీలను అమలు చేస్తాం...

ఎన్నికల సందర్భంగా చేస్తున్న హామీలను తప్పకుండా అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 6గ్యారంటీలలో ఇప్పటికే 5గ్యారంటీలను అమలు చేసినట్లు



మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

పేర్కొన్నారు. మిగిలిన హామీలను సైతం వెంటనే అమలు చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని మండిపడ్డారు. మాజీ సిఎం కేసిఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత మద్యం కేసులో ఇరుక్కని రాష్ట్ర పరువును దిగజార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-ఆర్టీసిని లాభాల బాటలో తీసుకువస్తాం...

రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఆర్టీసిని లాభాల బాటలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నూతనంగా బస్సులు కొన్ని కొనుగోలు చేసి ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. మమాలక్ష్మి పథకం ద్వార ఇప్పటి వరకు 33 కోట్ల మహిళలు ఆర్టీసి బస్సులలో ఉచితంగా ప్రయాణించారని గుర్తు చేశారు. 3వేల ఉద్యోగాలు త్వరలోనే భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సౌమ్యుడు సురేశ్‌కుమార్ శెట్కార్ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో మాజీ మంత్రి ఆగమ డాక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, నరసింహారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సుద్, హనుమంతరావు పాటిల్, నాయకుఉ కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, అశోక్ అప్పారావు, జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





ఆలయంలో కొలువైన శ్రీ నల్ల పోచమ్మ తల్లి , భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చల్లటి పందిల్లను వేయించిన దృశ్యం

# జాతర ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

**కౌడిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:**

తునికి శ్రీనల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఈ నెల 28 నుండి ప్రారంభమై నాలుగు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఈఓ మోహన్ రెడ్డి, చైర్మన్ తాళ్ల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వీరు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఉత్సవాలకుగాను అమ్మవారి ఆలయాన్ని రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, విద్యుత్తు దీపాలను అలంకరించినట్లు ఆయన తెలిపారు. అలాగే మెదక్-హైదరాబాద్ ప్రధాన రోడ్డుపైగల స్వాగత తోరణానికి రంగులు వేసి, విద్యుత్తు దీపాలను అలంకరించినట్లు వారు చెప్పారు. ఉత్సవాలను తిలకించడానికి తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఈఓ మోహన్‌రెడ్డి వివరించారు.

**నాలుగు రోజల పాటు జాతర ఉత్సవాలు:**

తునికి జాతర ఉత్సవాలు ఈనెల 28వ తేదీ నుండి నాల్గు రోజులు పాటు జరుగుతాయని ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. 28వ తేదీ మొదటి రోజైన గురు వారం అమ్మవారికి పంచామృతాభిషేకాలతో అభిషేకం, ధ్వజారోహణం నిర్వహించి లాంఛనంగా జాతర ఉత్సవాలను ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. 29వ తేదీన అగ్నిగుండాలు, బోనాలు, 30వ తేదీన బండ్ల ఊరేగింపు, 31వ తేదీన పాచి బండ్ల ఊరేగింపుతో జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఈఓ పేర్కొన్నారు.

**జాతరకు మంత్రులు, ఎమ్మెల్యేలు రాక**

రెండవ అతి పెద్ద జాతరగా, మహిమగల శ్రీనల్ల పోచమ్మ ఆలయానికి ఈ ఏడు లోక్‌సభ ఎన్నికల కోడ్ దృష్ట్యా అతి కొద్ది మంది ముఖ్య అతిథులుగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయవచ్చని అంచవేయడం జరిగింది. కాగా రాష్ట్ర మంత్రులు దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే సునీతారెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, పిసిసి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, టిపిసిసి అధికార ప్రతినిధి ఆవుల రాజీరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళ నాయకులు చిలుముల సుహాసినిరెడ్డి, ఉమ్మడి జిల్లాల దేవాదాయ శాఖ కమిషనర్ వి.అనీల్‌కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జడ్పీ చైర్మన్ ఆర్.హేమలత శేఖర్‌గౌడ్, ఆదనపు కలెక్టర్ జి.రమేష్, ఎస్పీ బాల స్వామి, నర్సాపూర్ మున్సిపాల్‌చైర్మన్ దుర్గప్పగారి ఆశోక్‌గౌడ్, ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయ చైర్మన్ బాలాగౌడ్, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులు, తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు విచ్చేయనున్నట్లు ఈఓ తెలిపారు. కాగా ఆలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తీని ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు.



వాహనాలు తనిఖీచేస్తున్న గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి

## ములుగు బార్డర్ చెక్‌పోస్టును తనిఖీచేసిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి
### -తనిఖీల్లో రూ.2.36 లక్షల స్వాధీనం

**ములుగు, మార్చి 25 (ప్రభాతవార్త):**

చెక్‌పోస్టులో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24 గంటలు విధులు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీచేయాలని, తనిఖీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ఏసిపి పురుషోత్తంరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా చెక్‌పోస్టుల వద్ద పోలీసులు తనిఖీలు ముమ్మరం చేయగా సోమవారం ములుగు మండల పరిధిలోని సిద్దిపేట జిల్లా సరిహద్దులో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలను ఏసిపి పురుషోత్తంరెడ్డి తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఒక వ్యక్తి రూ.2.36 లక్షల నగదు తీసుకెళ్తుండగా అట్టి డబ్బును సీజ్‌చేసి కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్‌లో డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేని నగదు లేదా మద్యం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులను, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సీజ్ చేసిన నగదు రిలీజ్ కోసం సదరు వ్యక్తి కలెక్టర్ కార్యాలయంకు వెళ్ళి గ్రీవెన్స్ అధికారులకు ఆధారాలు చూపించి డబ్బులు రిలీజ్ చేయించుకోవచ్చని అన్నారు. ఆయన వెంట స్థానిక ఎస్ఐ విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



బెల్ట్ షాపులో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

## బెల్ట్‌షాప్‌పై పోలీసుల దాడి
### 36 లీటర్ల మద్యం స్వాధీనం

**అల్లాదుర్గం, మార్చి 25, ప్రభాతవార్త:** విశ్వసనీయ సమాచారం మేరకు అల్లాదుర్గంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న దుకాణంలో (బెల్ట్ షాపు)పై సిఐ రేణుక, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి సిబ్బందితో సోమవారం దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి కథనం ప్రకారం... ప్రతాప్‌రెడ్డి (చందు గౌడ్) దుకాణంలో అమ్మడానికి నిల్వ ఉంచిన 36 లీటర్ల మద్యం (17వేల 8వందలు)ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రతాప్‌గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ రేణుక మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో అయిన బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లయితే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా పెడతామన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారు ఇక నుంచి ఆపేసుకోవాలని సిఐ రేణుక హెచ్చరించారు.

## కారు కొనివ్వలేదన్న యువకుడి ఆత్మహత్య

**చేర్యాల, మార్చి 25, ప్రభాతవార్త :** తండ్రి కారు కొనివ్వలేదన్న మనస్థాపంతో యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేర్యాల పట్టణంలో జరిగింది. మృతుని తండ్రి బుట్టి నర్సింహులు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చేర్యాల పట్టణానికి చెందిన యువకుడు బుట్టి నవీన్ కుమార్ (26) వృత్తి తాత్కాలిక కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఈ క్రమంలో తాత్కాలిక డ్రైవర్‌గా పని చేయనని స్వంత కారు కొనివ్వమని తండ్రితో గొడవపడి ఇంట్లోనే కాలీగా ఉండడంతో కొద్ది రోజుల తరువాత తీసుకుం దామని ఇలా ఎన్నిరోజులు ఇంట్లోనే ఉంటావని తండ్రి మందలించడంతో ఆది వారం రాత్రి ఇంట్లోనుండి నవీన్ వెళ్ళిపోయి పట్టణ శివారులోని వారి సంబంధికుల వ్యవసాయ బావివద్ద ఉరేసుకుని ఉన్నాడని ఫిర్యాధులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కంది, మార్చి 25, ప్రభాతవార్త:** అనారోగ్యంతో పడి ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. సంగారెడ్డి రూరల్ ఎస్ఐ కథనం ప్రకారం...ఈ నెల 19న పోతిరెడ్డిపల్లి శివాలయం వద్ద వ్యక్తి అనారోగ్యంతో కిందపడి ఉండగా అర్చకులు గోపాల్‌రెడ్డి బాధితుడిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారన్నారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతిచెందిన వ్యక్తి కొడకంది గ్రామానికి చెందిన లక్ష్మణ్ అని తెలిసిందని, అయితే అలాంటి వ్యక్తి ఆ గ్రామంలో ఎవరూ లేరని తేలిందన్నారు. మృతుడు పింకు రంగు టీషర్టు ధరించి ఉన్నట్లు , మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో బద్రపర్చినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తిని గుర్తిస్తే సంగారెడ్డి రూరల్ సిఐ 88712656719, రూరల్ ఎస్ఐ 8712656746, రూరల్ పోలీసు ఠాణా 8919785080లకు సమాచారం అందించాలని వివరించారు.

## ఏటిఎం దొంగల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

**చిన్నశంకరంపేట,మార్చి 25,ప్రభాతవార్త:** ఏటిఎం దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. మండల పరిధిలోని గవ్వలపల్లి చౌరస్తాలో ఉన్న ఎస్‌బీఐ ఏటిఎంలో గత శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని ఇద్దరు దుండగులు ఏటిఎం మిషన్‌ను పగులగొట్టి చోరికి విఫల యత్నం చేశారు. మిషన్ తెరచుకోకపోవడంతో నిందితులు అక్కడి నుండి పారిపోయారు. ఏటిఎం సూపర్‌వైజర్ సాయన్న పోలీసులకు ఫిర్యాదుచేయగా, ఎస్ఐ నారాయణ విచారణ చేపట్టారు. నిందితులను సీసీ కెమెరాలో గుర్తించి గజగట్లపల్లి గ్రామానికి చెందిన పసుల ప్రవిణ్, ముత్తగారి మహేష్‌లు అని గుర్తించి వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వివరించారు. 24 గంటల్లోనే కేసును చేదించిన ఎస్ఐ నారాయణగౌడ్‌ను, సిబ్బందిని రామాయంపేట సిఐ వెంకటేష్ అభినందించారు.

# జిల్లాలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో సోమవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులుచల్లుకుంటూ కేరింతలు కొట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రంగులు చల్లుకున్నారు. సిద్దిపేట పట్టణంలో జరిగిన హోలీ సంబరాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. యువకులు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం హోళి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.

**టిపిసిసి సభ్యులు చంద్రం ఆధ్వర్యంలో**

టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు సింగోజు జనార్ధన్, పబ్బతి శ్రీనాకర్‌రెడ్డి, నర్సారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

**కొమురవెల్లి మండలంలో..**

మండల పరిధిలోని అయా గ్రామాల్లో సోమవారం హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో చిన్నారులు, పెద్దలు, యువకులు, మహిళలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సహల మధ్య హోలీ సంబరాలను జరుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన హోలీ ఉత్సవాల్లో గ్రామస్తులు మాట్లాడుతూ గత దశాబ్ధాల కాలంగా హోలీ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పిల్లలు, పెద్దలు, యువకులు, మహిళలు అందరూ కలిసి సంతోషంగా హోళీ సంబరాలను జరుపుకున్నామన్నారు.

**మిరుదొడ్డి మండలంలో...**

మండల పరిధిలోని అయా గ్రామాల్లో హోలీ సంబరాలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సంబరాల్లో భాగంగా ఉదయం నుంచి యువకులు, చిన్నారులు కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో గ్రామస్తులు, మిత్రులో కలిసి ఒకరిపై ఒకరూ రంగులు చల్లుకున్నారు..

**చేర్యాల, మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో...**

**చేర్యాల,మార్చి 25, ప్రభాతవార్త :**

చేర్యాల, మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు ఆనందోత్సవాలమధ్య సోమవారం చిన్నారులు, యువతీ, యువకులు, మహిళలు, పెద్దలందరు ఉత్సహంగా హోలీ వేడుకల్లో మునిగిపోయారు. పల్లె,పట్టణాల్లో ఏ వీధుల్లో చూసిన హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నా,పెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందాలతో సంబరాలు జరుపుకున్నారు.

**హుస్నాబాద్ నియోజకవర్గంలో...**

**హుస్నాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :**

హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం రోజున హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం నుండే వీధుల్లో సందడి నెలకొంది.చిన్నారులు,యువతి, యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. డప్పు చప్పుల్లు ఊరేగింపులతో వెళ్తూ స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పాలకవర్గంతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవిరవిందర్,పెరుక భాగ్యరెడ్డి,పున్న లావణ్య సది,గోవింద రవి,గూళ్ల రాజు, బొల్లి కల్పనశ్రీనివాస్, రత్నమాల, రాజు, మిర్యాల రమేష్, బొజ్జ హరీష్, వాల సుప్రజనవీన్‌రావు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో హోలీ పండుగ జరుపుకుంటున్న ఉపాధ్యాయ సంఘాలు...



చేర్యాలలో హోలీ జరుపుకుంటున్న యువకులు



హోలీ వేడుకల్లో పాల్గొన్న హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్

# నగరంలో హోలీ పండుగ...గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు

**బేగంబజార్, మార్చి25 ప్రభాతవార్త:**
హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోని పలు చోట్ల ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా గట్టి పోలీసు బందో బస్తును ఏర్పాట్లు చేశారు. గోషామహల్ నియోజకవర్గంలోనిఅబిడ్స్, అప్జల్‌గంజ్, బేగంబజార్, షాహినాయత్‌గంజ్, సుల్తాన్‌బజార్, మంగళ్‌హాట్, హాబీబ్‌నగర్ తదితర పోలీస్ స్టేషన్ల ప్రాంతాలలోని చౌరస్తాలలో పోలీసు పికెట్లు ఏర్పాట్లు చేశారు. జరిగే కాముని దహనం జరిగే ప్రాంతాలలో కూడా పోలీసు పికెట్లను నియమించారు. రంగులు తమ బస్తీల్లో చల్లుకోవాలని రోడ్లపై రంగులు చల్లుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీస్ కమీషనర్ ఆదేశాలు జారీ చేయడంతో ఆయా పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు కాముని దహనం చేసే ప్రాంతాలలో పోలీసు పికెట్లను నియమించి బందోబస్తును పర్యవేక్షించారు. తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, ప్రధాన కార్యదర్శి సూర్య శుక్లా, పలువురు హోళి వేడుకలల్లో పాల్గొన్నారు. హోళిపండుగను పురస్కరించుకుని నగరంలోని ప్రధానమార్కెట్‌లో రకరకాల రంగులను జోరుగా వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. కోఠి, అబిడ్స్, సుల్తాన్‌బజార్, బడిచౌడి, అప్జల్‌గంజ్, నాంపల్లి, బేగంబజార్, గౌలిగూడ, పురానాపూల్, గోషామహల్, మంగళ్‌హాట్ తదితర ప్రాంతాలలో కాముని దహనం చేశారు. దీనికితోడుకోఠి, బేగంబజార్, అప్జల్‌గంజ్, బడిచౌడి, సుల్తాన్‌బజార్, దూల్‌పేటతదితర ప్రాంతాలలోని కొనుగోలుదారుల



హోళి వేడుకలల్లో పాల్గొన్న సేనా ప్రతినిధులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

కోసం రకరకాలైన రకరకాలైన రంగులను విక్రయిస్తున్నారు. ఈ రంగులను 15 రూపాయలనుంచి మొదలుకుని 100 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. హోళి పండుగను ఆనందోత్స వాల మధ్య జరుపుకునేందుకుగాను యువతీ యువకులతో దుకాణాలుకీటకీటలాడుతున్నాయి బేగంబజార్, బర్తన్‌బజార్, ఫీల్‌ఖానా, గౌలిగూడ, అబిడ్స్, సుల్తాన్‌బజార్, కోఠి, హనుమాన్‌టేక్కిడి, కందస్వామిలైన్ తదితర ప్రాంతాలలో రకరకాలైన గులాల్‌పొడర్లు, సునేర్, పిచ్‌కారిలను జోరుగా విక్రయించారు. కాగా హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోని పార్ధికులస్థులు రెండు రోజుల పాటు కుటుంబసమేతంగా హోళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పార్ధికులస్థులు హోళి పండుగను పరస్పరం రంగులు చల్లుకుంటారు. నగరంలోని పార్ధికులస్థులలో కాళివాలా, చౌకాట్‌వాలా, నకట్‌వాలా, శక్తివాలా తదితర పేర్లతో నివసించే వారు అధికంగా నగరంలో సీజన్ల పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. నిజాం పరిపాలనలో సైనికులు పని చేయడంతో వారికి నిజాం రాజు నగర శివారు ప్రాంతంలోని జల్‌పల్లి గ్రామంలో వందల ఎకరాల భూమిని ఉచితంగా పార్ధికులస్థులకు వ్రాసి ఇచ్చారు. ఈ నేపథ్యంతో జల్‌పల్లి గ్రామంలో అమ్మవారి ప్రతిష్టించినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. ప్రతి యేటా హోళి పండుగను పురస్కరించుకుని నగరంలోనే రాష్ట్రంలోని వివిధ జిల్లాలో నివసించే పార్ధికులస్థులు నగరానికి చేరుకుని జల్‌పల్లి గ్రామానికి పెద్ద ఎత్తున్న కుటుంబ సమేతంగా తరలి వెళ్లి వారి కులదేవతాల ముందు మేకలను బలి ఇవ్వడం జరుగుతుంది. కుటుంబ సమేతంగా అక్కడికి చేరుకుని కుల పెద్ద సమక్షంలో పూజలను చేయడం ఆనవాయితీగా వస్తుందని పలువురు పార్ధికులస్థులు తెలిపారు. హోళి పండుగను ఆనందత్సోవాల మధ్య జరుపుకుంటారు. గతాన్ని మరిచి పరస్పరంతో స్నేహ సంబంధాలతో ప్రశాంత జీవితం గడపాలన్నదే హోళి పండుగ ముఖ్య ఉద్దేశ్యం

## చిన్నారుల ముందు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా మెలగాలి

**-లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్, ఫిలాంత్రపిస్ట్ జగన్‌మోహన్‌రెడ్డి**





సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగిస్తున్న విద్యార్థులు

**కుత్బుల్లాపూర్, మార్చి 25 ప్రభాతవార్త :**
తల్లిదండ్రులు తమ పిల్లలముందు బాధ్యతతో ఉంటేనే సమాజం గర్వించదగ్గ పౌరులుగా మారుతారని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్, ఫిలాంత్రపిస్ట్ జె.జగన్ మోహన్‌రెడ్డి సూచించారు. చింతల్ పద్మానగర్ రింగ్‌రోడ్డులో గల మెమోరీస్ ఆఫ్ ఫ్యూచర్‌కిడ్స్ వార్శికోత్సవం ఎల్ఎస్ ఫంక్షన్‌హాలులో పాఠశాల డైరెక్టర్ కె.ఆరుణారెడ్డి ఆధ్వర్యంలో ఎంఎఫ్‌కెస్ ఆనివల్ ఫెస్ట్ 2024ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చెల్ మల్కాజిగిరి ట్రస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రుల ప్రవర్ధనను సునిశితంగా పరిశీలించి తమ భవిషత్‌ను విద్యార్థులు రూపొందించుకుంటారని అన్నారు. తల్లిదండ్రులు చెప్పేమాటల్లో అబద్ధాలు, అంబద్ధ విషయాలు వుంటే బాల్యం నుండే విద్యార్థులు అలవర్చుకుంటారనే సృహతో జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ట్రస్మా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కె.రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి, మెదటి, రెండవ తరగతి విద్యార్థులతో నిర్వహిస్తున్న మెమోరీస్ ఆఫ్ ఫ్యూచర్‌కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన వివిధ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కల్చరల్ ఫ్రైడ్, ట్రెడిషనల్ అటియర్ లోభాగంగా వివిధ నృత్యాలు తల్లిదండ్రులు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆరట్టు వేడుకలు..



అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పండితులు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త**
అయ్యప్ప స్వామి జన్మదినం ఆరట్టు జరుపుకునే ప్రత్యేక రోజున కూకట్‌పల్లి హస్బెస్టాస్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలతో, పుష్పాలతో అభిషేకం, మధ్యాహ్నం అన్న ప్రసాదాల కార్యక్రమం, సాయంత్రం కలశపూజ, పడిపూజ, భజన, అనంతరం తీర్థప్రసాదాలు, అల్పాహారం మొదలగు కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులచే, రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ అత్యంత ముఖ్యమైన రోజు అయ్యప్ప స్వామి వారి జన్మదినం ఆరట్టు స్వామి వారు శబరిమల సన్నిధానం నుండి పంబ నదీ దగ్గరకు ఏనుగు అంబారీపైన వస్తారని పంపానదిలో స్వామివారికి పంబ ఆరట్టు నిర్వహిస్తారన్నారు. స్వామి వారు తిరిగి సన్నిధానం చేరుకుంటారు. స్వామి వారికి ఆరట్టు నిర్వహించే కొలను పంబ నది దగ్గర మనం పంబ గణపతికి వెళ్ళే మెట్లు ఎదురుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వీరేందర్, రాజేష్, కమల్నాథ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నార్సింగిలో బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం : నర్సింహా

**నార్సింగి, మార్చి 25 ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు నార్సింగి మున్సిపల్ పరిధిలోని ఓమ్ కన్వెన్షన్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహిస్తున్నామని ఆ పార్టీ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మున్సిపాలిటీల చైర్మన్‌లు, పార్టీ మున్సిపల్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరువతారని వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం అనుసరించాల్సి న వ్యూహం, ప్రచారాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని నర్సిహ్మ తెలిపారు. ఈ సమావేశంకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరళి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అయ్యప్ప స్వామి పూజా మహోత్సవంలో పాల్గొన్న రాజేశ్వరరావు



అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాజేశ్వరరావు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త**
కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి వారి ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని పురష్కరించుకుని ఏర్పాటు చేసిన పూజా మహోత్సవంలో దేవాలయ ధర్మకర్త, బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి యోగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాలొ గ్గంటున్నారని, అయ్యప్ప స్వామి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉంటా యన్నారు. ప్రతి పండుగను ఆనందగా జరుపుకోవాలని, ప్రతి ఒక్క భక్తుడికి పూజ కార్యక్రమంలో పాల్గొనెల ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో వైభవంగా హోలీ మహోత్సవాలు



హోలీ మహోత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో హోలీ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన హోలీ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు తోకల శ్రీశైలం రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయులు పాల్గొన్నారు. జిహెచ్‌ఎంసికి చెందిన పారిశుద్ధ్య పనుల కార్మికులు కార్పొరేటర్‌కు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజశారు. కాగా హిందీ భాషీయులు ఎక్కువగా ఉన్న అత్తాపూర్, కాటేదన్, ఉప్పర్‌పల్లి ప్రాంతాలలో సోమవారం హోలీ మహోత్సవాలు వైభవంగా జరిగాయి.

## సాహిత్య సామాజికసేవ ఎంతో అవసరం

**-సివిల్‌కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీకుమారి**



సేవాట్రస్ట్ లోగోను ఆవిష్కరిస్తున్న అంజనీకుమారి, రాజగోపాల్, మనోహారరెడ్డి తదితర అతిథులు

**నాంపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**
నేటి సమాజంలో ప్రతీఒక్కరిలో సామాజిక, సాహిత్యసేవలు ఎంతో అవసరమని సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజనీకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆశీష్ సాహిత్య సమాజ సేవా ట్రస్ట్ లోగోను ఆమె ఆవిష్కరించి ట్రస్టు చేసే సామాజిక సేవా కార్యక్రమాలను సవివరపరిచారు. ఎంవివిటి ఆశిష్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత్ వికాస్ పరిషత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యవీణ రచించిన రామంభజే పుస్తకాన్ని పూర్వ రాష్ట్ర గనులశాఖ డైరెక్టర్ వి.డి.రాజగోపాల్ గంట మనోహారారెడ్డి, దీపక్‌న్యాతి, వెంకటస్వామినాయుడు, రామకృష్ణ చంద్రమౌళి, సూర్యప్రకాష్‌రావు, రాధాకుసుమ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సాహితీ వీణా కుసుమాలు వార్షికోత్సవం సందర్భంగా వర్ల వేణుగోపాల్‌రావు అధ్యక్షతన 30మంది కవులతో కవిసమ్మేళనం ఆసక్తికరంగా సాగింది. చివరిగా కవులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ఆశీష్, విజ్ఞత, అనీష్, శైలజ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా 30న రాష్ట్ర సదస్సు

**-హాజరు కానున్న వామపక్షాల రాష్ట్ర నాయకులు**

**చిక్కడపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని వామపక్షాలు విమర్శించాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శ తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత జెవి.చలపతిరావు, ఎంసిపిఐ(యు) నేత గాదగోని రవి, సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ రమేశ్‌రాజా, ఆర్ఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి జానకీ రాములు, ఎస్‌యుసిఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బి.నరేందర్‌రెడ్డిలతో కూడిన ఒక సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించే కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇస్తున్నారే తప్ప ప్రజజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. మతోన్మాద విధానాలను ముందుకు తెస్తోందని, నియంతృత్వ విధానాలను అమలు చేస్తోందని, ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతోందని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు కూడా ఈడీ, ఐటి దాడులతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని, రాజ్యాంగ విరుద్ధంగా 'పౌరసత్వ సవరణ చటనం-2019(సిఏఏ)ను తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి ప్రజావ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ 11 వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో మార్చి 30న ఉదయం 10 గంటలకు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించబోతున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం, కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని, ఈ సదస్సులో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాట్లు పట్ల హర్షం

**-ఒసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి**

**సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామమని ఒసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఓసిలకు ప్రత్యేక ట్రస్టును అమలుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైందని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెడ్లను పూర్తిగా విస్మరించి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. పేద రెడ్లను ఆదుకునేందుకు రూ. 2 వేల కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామిరెడ్డి, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ముందు హోలి ఆడుతున్న విధ్యార్థులు

## శ్రామికవర్గం కోసం పోరాడిన కృషీవలుడు పొట్లూరి

**ఎఐటియుసి నేత ఉజ్జిని రత్నాకర్‌రావు**

**సైఫాబాద్, మార్చి 25 ప్రభాతవార్త :**
అసాధారణమైన ట్రేడ్ యూనియన్ నాయకుడిగా, శ్రామికవర్గం కోసం జీవితాంతం పోరాడిన కృషీవలుడు పొట్లూరి నాగేశ్వరరావు అని ఎఐటియుసి నేత ఉజ్జిని రత్నాకర్‌రావు కొనియాడారు. హైదరాబాద్, హిమాయత్‌నగర్, ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం, సత్యనారాయణరెడ్డి భవన్‌లో సోమవారం పొట్లూరి నాగేశ్వర్‌రావు 16వ వర్ధంతి సభ ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పొట్లూరి చిత్రపటానికి రత్నాకర్‌రావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, కార్యదర్శి బి.వెంకటేశం తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రత్నాకర్‌రావు మాట్లాడుతూ మెరుగైన సామాజిక భద్రతా చర్యల కోసం జరిగిన అనేక పోరాటాలకు పొట్లూరి నాగేశ్వర్‌రావు నాయకత్వం వహించాడన్నారు. డా. రాజ్ బహదూర్‌గౌర్, కె.ఎల్.మహేంద్ర వంటి ట్రేడ్ యూనియన్ దిగ్గజాల స్ఫూర్తితో సంఘటిత, అసంఘటిత రంగాలల్లోని కార్మికుల హక్కుల కోసం పొట్లూరి ఉద్యమాలు నిర్మించేవారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు బి.వెంకటయ్య, ఎండి ఒమర్‌ఖాన్, కొంరెల్లి బాబు, లతీఫ్, కృష్ణ, జగన్‌గౌడ్, రాములు పాల్గొన్నారు.

### నిబద్ధతతో ముందుకు వెళ్లడమే లక్ష్యం

శామిర్‌పేట మార్చి25, ప్రభాతవార్త : క్యాస్ట్రోల్ బిపి గ్రూప్ యొక్క అనుబంధ సంస్థ లూబ్రికెంట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా షారూఖ్ ఖాన్‌తో తన వ్యూహాత్మక అనుబంధాన్ని ప్రకటించింది. ఈ అసోసియేషన్ అధిక, పనితీరు గల లూబ్రికెంట్లను అందించడంలో క్యాస్ట్రోల్ యొక్క నిబద్ధతతో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. రాబోయే రెండు సంవత్సరాల్లో విస్తృత శ్రేణి ఉత్పత్తులను ప్రదర్శిరలో కనిపించనున్నట్లు తెలిపారు.

## బాలానగర్‌లో యువకుడి హత్య..

**-గంజాయి తాగించి హత్య చేసిన స్నేహితుడు**

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 25, ప్రభాతవార్త**
స్నేహితుడిని ఇంటి నుంచి తీసుకెళ్ళిన యువకుడు గంజాయి తాగించి గొడవపడి కత్తితో పొడిచి హత్య చేసిన ఉదంతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సుమిత్రానగర్‌కు చెందిన పులి ప్రణీత్ తేజ (20), సమీర్ (20) చిన్ననాటి స్నేహితులు. వీరిద్దరు చిల్లర దొంగతనాలు చేస్తూ జులాయిగా తిరుగుతూ గంజాయి, మద్యానికి బానిసలయ్యారు. ఇటీవల ప్రణీత్ తన స్నేహితుడు సమీర్ తల్లి విషయంలో దుర్భాషలాడాడు. తరుచూ కామెంట్ చేస్తుండడంతో పలుమార్లు వద్దని వారించినా మార్పు కనిపించలేదు. పగ పెంచుకున్న సమీర్ ఎలాగైన ప్రణీత్‌ని చంపేయాలని నిర్ణయించుకున్నాడు. జేబులో కత్తి పెట్టుకుని గంజాయి తీసుకొని ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో తేజ ఇంటికెళ్ళాడు. బటయటికి వెళ్దామని చెప్పడంతో తేజ అతనితో వెళ్ళాడు. ఏపీహెచ్ కాలనీ మైదానంలో పార్కింగ్ చేసి ఉన్న ఓ ప్రైవేట్ బస్సులో ఇద్దరూ ఎక్కి సాయంత్రం వరకు గంజాయి తాగారు. తర్వాత తేజ ప్రవర్తన విషయాన్ని సమీర్ ప్రశ్నించాడు. మైకంలో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి తీవ్ర ఘర్షణకు దారి తీసింది. దీంతో సమీర్ కత్తితో ప్రణీత్ పొట్టలో పలుమార్లు కసితీరా పొడిచాడు. ప్రాణాలు కోల్పోయాడని ధృవీకరించుకున్నాక వెళ్ళిపోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టు నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. హత్యకు కారణం ఇదేనా? ఇంకేమైనా కారాణాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

## ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యం..

**కొంపల్లి, మార్చి 25, ప్రభాతవార్త**
ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సరానందిని ఎంక్లేవ్ బాప్టిస్ట్ చర్చ్ కాలనీ, ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న డి.నవీన్ (41) ప్రైవేట్ ఎంప్లాయిగా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 7గంటలకు తను నివసిస్తున్న అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కొంత సమయం తరువాత వాళ్ళ కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు తన మొబైల్‌కి ఫోన్ చేసినా ఫోన్ స్విచ్‌ఆఫ్ అని వచ్చింది. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌ని అడగగా నవీన్ అనే వ్యక్తి సాయంత్రం 7గంటలకు నడుచుకుంటూ బయటికి వెళ్లినట్లు తెలిపాడు. తన గురించి చుట్టు ప్రక్కల వెతికిన ఆచూకీ లభించలేదు. వాళ్ళ బంధుమిత్రులకు ఫోన్ ద్వారా విచారించగా అక్కడికి రాలేదని తెలిపారు. నవీన్ అన్న డి.సురేష్ వీర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చార్మినార్‌లో ఘనంగా హోలీ వేడుకలు



హోలీ వేడుకల్లో పాల్గొన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కె.మాధవి లత

**చార్మినార్, మార్చి 25 ప్రభాతవార్త :**
పాతబస్తీ చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాలలో సోమవారం హోలీ వేడుకలను ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకున్నారు. మార్వాడీలు, రాజస్థానీలు, గుజరాతీలు, హర్యానీలు, బెంగాలీలు ఎక్కువగా నివాసం ఉంటున్న ఘాన్సీబజార్ డివిజన్‌లో సోమవారం హోలీ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఘాన్సీబజార్ డివిజన్‌లో హోలీ పండుగ వాతావరణం కనిపించింది. కబూతర్‌ఖానాలో మహేశ్వరీ సమాజం ఆధ్వర్యంలో జరిగిన హోలీ మహోత్సవాలలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్ది కె.మాధవి లతతో పాటు పలువురు పాల్గొన్నారు. పాతబస్తీలో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పుస్తె శ్రీ కాంత్ పురానాపూల్‌లో జరిగిన హోలీ వేడకల్లో నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన చార్మినార్ కాంగ్రెస్ నాయకులు



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్

**చార్మినార్, మార్చి 25 ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ కలిసి నియోజకవర్గం సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముజీబుల్లా షరీఫ్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మతోన్మాతులకంటే ప్రమాదం మందకృష్ణ

**- మాలమహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ**

**నాంపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**
దేశంలో అణగారిన కులాల ప్రజలను మనుషులుగా మార్చిన అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటూ పార్లమెంటు, బయట బహిరంగసభలో బిజెపి, కేంద్రమంత్రులు మాట్లాడుతున్నా మాదిగలు బిజెపికే ఓట్లెయ్యమని చెబుతున్న మందకృష్ణ మతోన్మాదులకంటే ప్రమాదమని మాలమహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ఆవేదన వ్యక్తపరిచారు. దేశ ప్రభుత్వరంగ సంస్థలను ఆదాని అంబానీలకు మోదీ, అమిత్‌షా బంధువులకు అమ్మిన తర్వాత రిజర్వేషన్లు ఎక్కడవున్నాయో తెలంగాణ దళిత ప్రజలకే కాక మొత్తం అణగారినవర్గాలకు చెప్పాల్సి న బాధ్యత ఆయనమీదే ఉందన్నారు. దయచేసి మాదిగ సోదరులు మందకృష్ణ బిజెపి ఏజెంట్ అని తెలుసుకొని మోసపోవద్దని కోరారు.

### జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

**మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు శ్మశాన వాటికలో ఆత్మహత్యకు పాల్పడిన సోమవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.......ఇన్‌స్పెక్టర్ వెంకట్ రాంరెడ్డి కథనం ప్రకారం......సిక్‌చావనీ ప్రాంతానికి చెందిన యశ్‌ప్రీత్ సింగ్ (19) వృత్తి రీత్యా వెల్డర్. మానసిక స్థితి సరిగ్గా లేనందున జీవితంపై విరక్తి చెందిన యశ్‌ప్రీత్ సింగ్ సోమవారం హుడాకాలనీలో ఉన్న శ్మశాన వాటికలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని యశ్‌ప్రీత్‌సింగ్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు మృత దేహాన్ని అప్పగించారు. ఈ కేసును అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హోలీ సందర్భంగా బెల్టు షాపులు, కిరాణా షాపులపై దాడులు

**-అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బాటిళ్ళ స్వాధీనం..కేసులు నమోదు**





మీర్‌పేట్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం కాటూన్లు

**సరూర్‌నగర్, మార్చి 25 ప్రభాతవార్త:**
హోలీ సందర్భంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులు, కిరాణా దుకాణాలపై మీర్‌పేట్ పోలీసులు దాడులు చేసి 312 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని నిందతులపై కేసులు నమోదు చేశారు. ఇన్స్‌పెక్టర్ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం హోలీ పండుగను పురస్కరించుకొని మీర్‌పేట్ పోలీసులు పిఎస్ పరిధిలో మద్యం విక్రయాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సాయినగర్, జిల్లెలగూడ, మీర్‌పేట్, నందనవనం ప్రాంతాల్లో జరిపిన రైడ్స్‌లో బెల్టు షాపులు, కిరాణాషాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్న గుర్తించారు. ఈ మేరకు మొత్తం 236 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని బాధ్యులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్సాహంగా హోలీ పండుగ వేడుకలు


చాట్లపల్లిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు


గౌరారంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు


నర్సాపూర్‌లో హోలీ పండగ సంబరాల్లో పాల్గొన్న అశోక్‌గౌడ్ తదితరులు

**జగదేవ్‌పూర్, మార్చి 25 (ప్రభాతవార్త):** మండల కేంద్రంతోపాటు మండలపరిధిలోని చాట్లపల్లి, మునిగడప, తీగుల్‌నర్సాపూర్, బిజి వెంకటాపూర్ తదితర గ్రామాల్లో పెద్దలు, చిన్నారులు, మహిళలు సోమవారం హోలీ పండుగ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని చిన్నారులు ఉదయాన్నే గోగు పూలను తీసుకొచ్చి రంగులను తయారుచేసి ఒకరిపైఒకరు చల్లుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. చాట్లపల్లిలో హోలీ వేడుకలను యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. పలువురు యువకులు మాట్లాడుతూ ఇంద్రధనస్సులో ఏడు రంగులు ఇమిడి ఉండడంతో అందంగా కనిపించే విధంగా హోలీ పండుగ రోజున అన్ని రంగుల కలయికతో జీవితం ఆనందంగా గడుస్తుందని అన్నారు. హోలీ వేడుకల్లో యువకులు బరిగె బిక్షపతి, చంద్రశేఖర్, చిలుముల కృష్ణ, లింగాల చంద్రం, దాసరి ఐలయ్య, కదుర్ల ఆంజనేయులు, దేశాయిరెడ్డి, సంతోష్, భూమల్ల లింగం, ఎగుర్ల కనకయ్య, భూమల్ల రాజు, అశోక్, దర్గయ్య, శ్రీకాంత్, తిరుపతి, భూమల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**వర్గల్ మండలంలో...**

**వర్గల్, మార్చి 25 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా సోమవారం హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ హోలీ వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకున్నారు. అలాగే మహిళలు, చిన్నారులు పండుగ వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. కాగా మండల కేంద్రంలో పలువురు ప్రజాప్రతినిధులు,యువకులు హోలీ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హోలీ పండగ సంబురాలను అంగరంగ వైబవంగా జరుపుకున్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలో నాయకులు, యువకులు, పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా డిజె సౌండ్లతో డాన్స్‌లు చేస్తు ఒకరిపైనొకరు రంగులు చల్లుకుంటు హోలీ సంబరాలు చేపట్టారు. ఈ హోలీ పండగ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ ఎంపిటిసీ మూచునూరి మల్లేష్‌యాదవ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు, పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటు కేరింతలు కొడుతూ డాన్స్‌లు చేస్తు ఎంతో సంబురంగా ఆనందంగా ఈ హోలీ పండగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ హోలీ పండగ సంబరాల్లో నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ ఎంపిటిసీ మాచునూరి మల్లేష్‌యాదవ్ లతో పాటు పంబళ్ళ రాంచందర్, బాల్‌రెడ్డి, పేద్ద రమేశ్‌గౌడ్,గండం శంకర్, పంబళ్ళ బిక్షపతి, కుమ్మరి నాగేశ్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్యాంసుందర్‌గౌడ్, కొండి కుమార్, లక్ష్మణ్‌యాదవ్, దేవేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఆదేవిదంగా నర్సాపూర్‌లోని, పతంజలి యోగ కేంద్రంలో యోగ సభ్యులు హోలీ పండగను ఆనందంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఒకరి పైనొకరు రంగులు చల్లుంటు ఆననందంగా ఆ హోలీ సంబురాలను జరుపుకున్నారు ఈ హోలీ పంబరాల్లో కుమ్మరి సంజీవ్, అల్వాల్ రమేశ్, వినోద్‌కుమార్, దయానంద్‌చారి, వెంకట్‌చారి, పాపారావు,చిరంజీవి. కుశల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో సైతం ఈ హోలీ పండగ సంభరాలను ఘనంగా జరుపుకున్నారు.

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో...**

**గజ్వేల్/గజ్వేల్ టౌన్, మార్చి 25 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో సోమవారం హోలీ పండుగ సంబరాలు ప్రజలు అట్టహాసంగా జరుపుకున్నారు. హోలీ సంబరాల్లో పాల్గొన్న 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ హోలీ పండుగను ప్రజ్ఞాపూర్‌లో ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని, రంగుల హరివిల్లులా ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం వెల్లివిరియాలని అన్నారు. యువకులు, చిన్నారులు, పెద్దలు హోలీ వేడుకల్లో సంతోషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాము, ప్రొద్దుటూరి శ్రీనివాస్, ప్రభాకర్, పూదరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**హోలీ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్...**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో వార్డులోని యువకులు, చిన్నారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**అహ్మదీపూర్‌లో...**

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో సోమవారం హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో చిన్నారులు పాల్గొని సందడి చేశారు. గ్రామంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా రంగులు చల్లుకొని హోలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.


నరేందర్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న నిమ్మ రంగారెడ్డి

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేత పాశం నరేందర్‌రెడ్డి

**వర్గల్, మార్చి 25 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం గౌరారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత నరేందర్‌రెడ్డి సోమవారం వర్గల్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పాశం నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువాను నిమ్మ రంగారెడ్డి కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిమ్మ రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, మాజీ ఎంపిపి మోహన్, కాంగ్రెస్ నాయకులు సుల్తాన్, భానుప్రసాద్‌గౌడ్, పూదరి కరుణాకర్, గుండు నర్సింలుగౌడ్, పూదరి శ్రీనివాస్‌గౌడ్, పాశం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని కలిసిన జగదేవ్‌పూర్ నాయకులు


బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థితో జగదేవ్‌పూర్ బిఆర్ఎస్ నాయకులు

**జగదేవ్‌పూర్, మార్చి 25 (ప్రభాతవార్త):** ఇటీవల బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన వెంకట్రాంరెడ్డిని సోమవారం జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ కొండపోచమ్మ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, అంకిళ్ల యాదవరెడ్డి, దాచారం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సిద్ధిపేట రూరల్, మార్చి 25, ప్రభాతవార్త :** గ్రూప్స్ 1,2,3,4, ఎస్ఎస్, ఎస్,సి,అర్అర్‌బి, బ్యాంకింగ్, ఎస్ఐ, కానిస్టేబుల్ తదితర రాష్ట్ర, కేంద్ర స్థాయి ఉద్యోగాల కోసం టిఎస్ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత తెలిపారు. ఈనెల 28న వరకు స్థానిక టిఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో స్పాట్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ అధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రెసిడెన్షియల్‌తో కూడిన శిక్షణ ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 9553167760 నంబరును సంప్రదించాలన్నారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, అదాయం, పదో తరగతి, డిగ్రీ, అధార్ కార్డు, పాస్ ఫోర్ట్‌సైజు ఫోటోలతో స్పాట్ అడ్మిషన్లుకు రావాలన్నారు.

**డిఎస్సీ ఉచిత కోచింగ్ దరఖాస్తులకు నేడు చివరి గడువు**

డిఎస్సీ ఉచిత కోచింగ్ శిక్షణ కోసం టిఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి సిహెచ్.కవిత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా॥ శ్రీకాంత్‌లు తెలిపారు. ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డైట్ లేదా బి.ఎడ్ పూర్తి చేసి టెట్ ఉత్తీర్ణత అయి, ఎస్సీ అభ్యర్థులై ఉండాలన్నారు. ఈనెల 26 వరకు అన్‌లైన్‌లో టిఎస్ఎస్‌టి యుడిడబ్ల్యుఐఅర్ఎస్ఎల్ఈ.సి.ఐఎన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 3 నుంచి రెండు నెలల పాటు ఉచితంగా రెసిడెన్షియల్‌తో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## రంగనాయకస్వామి ఆలయానికి శఠగోపురం అందజేత


దాతను సన్మానిస్తున్న తాజా మాజీ సర్పంచ్ భాస్కర్

**మర్కుక్, మార్చి 25(ప్రభాతవార్త):** మండల కేంద్రంలోగల రంగనాయక స్వామి ఆలయానికి ఇనకొండ చంద్రారెడ్డి వెండి శఠ గోపురాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ దాత చంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి కూతురు ప్రణీతరెడ్డి, అక్షితరెడ్డి, భవిక్‌రెడ్డి, డిఎన్ఆర్ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య, మొర్సు శ్రీనివాస్‌రెడ్డి, సాయిని మహేష్, సుర్వి బాల్‌నర్సయ్య, గుండా శ్రీనివాస్, టి.రమేష్‌గుప్త, బబ్బూరి శ్రీను, గాండ్లశర్మ పాల్గొన్నారు.

## ఘనంగా సంగమేశ్వర జాతర మహోత్సవ వేడుకలు

**కౌడిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొట్టాల గ్రామ పంచాయతీ శివారులో గల శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద హోళి పర్వదినమైన సోమవారం నాడు జాతర మహోత్సవ వేడుకలను కమిటీ సభ్యులు గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి యేట హోళి పండుగరోజు నుండి మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలను అత్యాంత్య వైభవంగా జరుపడం ఆనవాయితీగా వస్తుంది. కాగా ఈ యేడు గ్రామస్థులు శ్రీసంగమేశ్వర స్వామి ఆలయం వద్ద జాతర ఉత్సవాలను భారీ బ్యాండ్ మేళతాళ్లల నడుమ ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం చుట్టు బండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలైన వెల్మకన్నె, లింగంపల్లి, కంచెన్‌పల్లి తదితరల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చినారు. నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి వాల్దాస్ మల్లేశ్ గౌడు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమీటీ సభ్యులు, గ్రామపెద్దలు వాల్దాస్ మల్లేశ్ గౌడును శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాఖేష్, గ్రామ మాజీ సర్పంచ్ నరహరీ, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


బిజెపి నాయకులు వాల్దాస్ రాధ మల్లేశ్ గౌడును శాలువతో సన్మానించిన కమిటీ సభ్యులు

## బంజారా భవన్‌లో ఘనంగా హోలీ వేడుకలు

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** పట్టణంలోని బంజార భవన్‌లో టీ బేస్ ఆధ్వర్యంలో బంజారాలు హోలీ పండగను ఆనందోత్సవాలతో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగుల చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీ బేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసి రామ్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌవాన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డిఆర్ సునీల్ పవార్, డివిజన్ అధ్యక్షులు తుకారామ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి హన్మంత్ పవార్, గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్, ఎంఈఓ మారుతి రాథోడ్, శ్రీనివాస్, ఎబిఐఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ పవార్ రాష్ట్ర ఉపాధ్యక్షులువాషు బానోత్, టీబేస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బానోత్, దేవి సింగ్ రాథోడ్, నాయకులు జైసింగ్ చవాన్, టోగు జాదవ్, కిషన్ చవాన్, రామనాయక్, మీరాలాల్ పవార్, శంకర్, సికిందర్, రమేష్, రాజు పవార్, పాండు పవార్, హరి, రఘు నాథ్, మధు చవాన్, విశ్వనాథ్, డాక్టర్ గోపాల్ కృష్ణ, లాల్‌సింగ్, ధల్‌సింగ్ రాథోడ్, శంకర్, పూల్‌సింగ్ పవార్, పాండు చవాన్, కిషన్, శాంరావు పాల్గొన్నారు.

## బెల్టు దుకాణాలపై ఎస్ఓటి పోలీసుల దాడులు

**చేవెళ్ళ, మార్చి 25, ప్రభాతవార్త** చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు బెల్టు దుకాణాలపై ఎస్ఓటి పోలీసులు దాడులు చేసి అక్రమంగా విక్రయిస్తున్న మద్యంను స్వాదీనం చేసుకున్నామని చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్‌కు మార్ తెలిపారు. సోమవారం చేవెళ్ల మండలం ఈర్లపల్లి గ్రామంలోని మల్లేశం కిరాణా దుకాణంలో 9.72 లీటర్‌లు, కందవాడ గ్రామంలో జై శ్రీరాం కిరాణ దుకాణంలో 6.3 లీటర్‌లు, శివ పార్వతి కిరాణా దుకా ణంలో 5.33 లీటర్‌ల మద్యంను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు దుకాణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు.అక్రమంగా మ ద్యంను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఎస్ఐ ప్రదీప్‌కు మార్ హెచ్చరించారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీలో చేరిక

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన కార్యకర్తలు సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటు అభ్యర్థి ఈట ల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో కాచవాని సింగారం గ్రామానికి చెందిన రామకృష్ణ, బుర్ర రఘుగౌడ్,సత్యనారాయణ, వినయ్, నవీన్‌యాదవ్, వెంకన్న, మహేశ్, కిరణ్, ప్రశాంత్, ఆకాశ్, రాజు, నవీన్ ముదిరాజ్ తదితరులు శామీర్‌పేట్‌లోని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఇంటికి వెళ్లగా పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సం దర్భంగా బీజేపీ పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో బీజేపీ జెండా ఏగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు బస్వరాజ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్, కాచవాని సింగారం గ్రామశాఖ అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన సొంత గ్రామస్థులు

**ఆదిభట్ల మార్చి25,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ నుండి భవనగిరి పార్లమెంట్ టికెట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ క్యామా మల్లేష్‌కి ఇవ్వడంతో క్యామ మల్లేష్ సొంత గ్రామమైన శేరిగూడ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు,పెద్దలు యువకులు అందరూ క్యామ మల్లేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... శేరిగూడ గ్రామం నుండి ఇంతకుముందు 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిల్చున్న క్యామ మల్లేష్ చాలా చిన్న మెజార్టీతో ఓడిపోవడం మళ్లీ ఇన్ని సంవత్సరాల తర్వాత కెసిఆర్ గుర్తించి భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇప్పించడం అభినందించాల్సిన విషయమని అన్నారు.అనంతరం క్యామ మల్లేష్ మాట్లాడుతూ...కెసిఆర్ నాపై నమ్మకం ఉంచి పార్లమెం ట్ టికెట్ ఇప్పించడం ఎంతో ఆనందకరమైన విషయమని యువకులు ,కార్యకర్తలు అందరూ కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. కౌన్సిలర్ అల్వాల్ వెంకటరెడ్డి,అంజిరెడ్డి, బుచ్చిరెడ్డి,కృష్ణారెడ్డి,ఆసిని శివశంకర్, శ్రీకాంత్ రెడ్డి,సురేందర్ రెడ్డి,మాడుగుల అంజిరెడ్డి,ప్రవీణ్,కుమార్ రెడ్డి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## యంనంపేట్ వాసికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 25, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ యంనంపేట్‌కు చెందిన పినబాకల తిరుపతిరావుకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 58 వేల 500 చెక్కును సోమవారం మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సిం గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బాధితుడికి అందజేశారు. మున్సిపల్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

**బోడుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త :** చెంగిచెర్ల రామకృష్ణ లేఔట్‌లో 150 మందితో వీరశైవ లింగాయత్ సమాజం బోడుప్పల్ వారు నిర్వ హించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కా జిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున పాల్గొన్నారు, వీరితోపాటు మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పటోళ్ల విక్రంరెడ్డి, బోడుప్పల్ బిజెపి అధ్యక్షులు గోని శ్రీనివాస్, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఏనుగుల లక్ష్మయ్య, రాసాల నర్సింగ్‌రావు, జనగ వెంకటేష్, తుప్పత్ ఆనంద్, ప్రగతి, బోడుప్పల్ వీర శైవ సమాజం అధ్యక్షులు నాగేందర్ పాటిల్, విజయకుమార్, సురేష్‌తోపాటు 150కి పైగా వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొని వారి సంపూర్ణ మద్దతు ఈటెల రాజేందర్‌కు తెలిపారు.

## గీతం స్కాలర్ రేఖకు పీహెచ్ డీ

**పటాన్‌చెరు, మార్చి 25,ప్రభాతవార్త:** గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, హైదరబాద్‌లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని లేఖ రాయిపేట్ జై చందర్‌ని డాక్టరేట్ వరించింది. అవిశ్వతి పరిమితులతో కూడిన బలమైన విరామం- విలువ గల ఆప్టిమైజేషన్ సమస్యలకు కొంత సహకారం అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనిశ్చిత డేటాతో ఆప్టిమైజేషన్ సమస్యలను నిర్వహించడానికి రేఖ పరిశోధన బలమైన ఆప్టిమైజేషన్ మేథ డాలజీలపై దృష్టి సారించిందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బిగ్ డేటా,కృత్రిమ మేథ వంటి సాంకేతికతలు పెరుగుతున్న వినియోగంతో విస్తారమైన, విభిన్నమైన డేటా విశ్లేషణ కీలకంగా మారినట్లు తెలిపారు. ఈ సిద్ధాంత వ్యాసం, ఆప్టిమైజేషన్ సమస్యలతో అనిశ్చితిని పరిష్కరించడానికి వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టిందన్నారు. వివిధ రకాల బలమైన ఆప్టిమైజేషన్ సమస్యలకు శాడల్ పాయింట్ పరిస్థితులు, పరిష్కారాలను పరిశీలిస్తుందని డాక్టర్ కృష్ణ వివరించారు. రేఖ సమర్పించిన సిద్ధాంత వ్యాసం, పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సెన్స్ ఇంచార్జీ ప్రిన్సిపల్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం రెజా పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు సిబ్బంది పలువురు అభినందించారు.

## అందిరి జీవితాలు రంగుల హరివిల్లు కావాలి

### రాష్ట్ర మాజీ ఎస్సి,ఎస్టి కమిషన్ సభ్యుడు రాంబల్ నాయక్

**నందిగామ, మార్చి 25 ప్రభాతవార్త** ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునే హోలీ పర్వదినం అందరి జీవి తంలో వెలుగులు నింపాలని రాష్ట్ర మాజీ ఎస్సి,ఎస్టి కమిషన్ సభ్యుడు రాంబల్ నాయక్ స్పష్టం చేశారు. సోమవారం హోలీ పర్వదినాన్ని పుర స్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొ న్నా రు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా మారిన ఈ హోలీ సంబరాలు అందిరి జీవితాల్లో రంగుల హరివిల్లుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ హోలీ పర్వదిన శుభా కాంక్షలు తెలిపారు. హోలీ సందర్భంగా అందిరికీ మిఠాయిలు పంచి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

**బోడుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త :** చెంగిచెర్ల రామకృష్ణ లేఔట్‌లో 150 మందితో వీరశైవ లింగాయత్ సమాజం బోడుప్పల్ వారు నిర్వ హించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కా జిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ సతీమణి ఈటెల జమున పాల్గొన్నారు, వీరితో పాటు మేడ్చల్‌రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పటోళ్ల విక్రంరెడ్డి, బోడుప్పల్ బిజెపి అధ్యక్షులు గోని శ్రీనివాస్, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఏనుగుల లక్ష్మయ్య, రాసాల నర్సింగ్‌రావు, జనగ వెంకటేష్, తుప్పత్ ఆనంద్, ప్రగతి, బోడుప్పల్ వీర శైవ సమాజం అధ్యక్షులు నాగేందర్ పాటిల్, విజయకుమార్, సురేష్‌తోపాటు 150కి పైగా వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొని వారి సంపూర్ణ మద్దతు ఈటెల రాజేందర్‌కు తెలిపారు.

## అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్‌పై ఎస్ఓటి అధికారుల దాడి

**బోడుప్పల్, మార్చి 25 ప్రభాతవార్త :** బోడుప్పల్ మేడిపల్లి పోలీస్‌స్టే షన్ పరిధిలోని పీర్జాదిగూడలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్‌పై ఎస్ఓటి పోలీసులు దాడి చేసి 5 కాటన్ల మద్యాన్ని స్వాధీనం చేసు కున్నారు. సోమవారం ఉదయం దాడి చేసిన అధికారులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్ఓటి పోలీసులు నిందితున్ని మేడిపల్లి పోలీసులు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త కాలనీలలో పడకేసిన పారిశుద్ధ్యం

**షాద్‌నగర్, మార్చి 25, (ప్రభాతవార్త) :** దినదిన అభివృద్ధి చెందుతున్న షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో కొత్త కాలనీలు సహితం శరవేగంగా విస్తరిస్తున్నాయి. దీంతో ఆయా కాలనీల్లో పరిశుద్ధ పనులు సరిగ్గా చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది పారిశుద్ధ్యం తీరు. మరి ముఖ్యంగా పట్టణంలోని 7వ వార్డు పరిధిలోని ఈశ్వర్‌కాలనీ అనుబంధ కాలనీలైన ఆనంద్‌కాలనీ, డాక్టర్స్ కాలనీ, ప్రశాంత్ కాలనీల్లో రోడ్లపైనే చెత్త పెరుకుపోవడంతో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఇంటి వెనుక నుంచి వెళ్లే కాలనీల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త పెరుకుపోయింది. ఖాళీ స్థలాల్లో ఇండ్ల మధ్యలో చెత్త ఉండటంతో దోమల బెడద అధికమై రోగాల బారిన పడాల్సి వస్తుందని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికా రులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.

## అందిరి జీవితాలు రంగుల హరివిల్లు కావాలి

### రాష్ట్ర మాజీ ఎస్సి,ఎస్టి కమిషన్ సభ్యుడు రాంబల్ నాయక్

**నందిగామ, మార్చి 25 ప్రభాతవార్త** ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునే హోలీ పర్వదినం అందరి జీవి తంలో వెలుగులు నింపాలని రాష్ట్ర మాజీ ఎస్సి,ఎస్టి కమిషన్‌సభ్యుడు రాంబల్‌నాయక్ స్పష్టం చేశారు. సోమవారం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొ న్నా రు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకగా మారిన ఈ హోలీ సంబరాలు అందిరి జీవితాల్లో రంగుల హరివిల్లుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ హోలీ పర్వదిన శుభా కాంక్షలు తెలిపారు. హోలీ పర్వదిన సందర్భంగా అందిరికీ మిఠాయిలు పంచి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## హద్నూర్‌లో పాదయాత్ర పల్లకి సేవలకు ఘన వీడ్కోలు

**న్యాల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త:** దత్తగిరి మహారాజ్ 45వ వార్షిక అమరతిథి మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 20వ తేదీ నుంచి మనూర్ మండలంలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకిసేవ ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమానికి ఈ నెల 27వ తేదీన చేరుకోనుంది. దత్తగిరి నామ స్మరణతో భక్తులు పాదయాత్ర పల్లకి సేవలో పాల్గొంటున్నారు. ఈ నెల 24న హద్నూర్ గ్రామానికి చేరుకున్న పాదయాత్ర పల్లకి సేవ గ్రామంలోని ఆంజనేయస్వామి వారి ఆలయంలో బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు మహంత్ డాక్టర్ సిద్దేశ్వరనందగిరి మహారాజ్ భక్తులతోకలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి భజనలు, ప్రవచనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో రాత్రి గడిపారు.సోమవారం ఆశ్రమంలో అప్పగిరి పాదకులకు మరో మారు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్ర పల్లకి సేవకు ఘనంగా వీడ్కోలు పలికారు. పాదయాత్ర పల్లకి సేవ హద్నూర్ గ్రామం నుంచి మండలంలోని న్యామతాబాద్ గ్రామ చౌరస్తా నుంచి గంగ్వార్, మిర్జాపూర్, మల్కాపూర్ గ్రామాల మీదుగా జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామం గుండా జహీరాబాద్‌లోని కైలాసగిరి ఆలయానికి పాదయాత్ర చేరుకుంది.

## జహీరాబాద్ చేరుకున్న పాదయాత్ర పల్లకి సేవ

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమం నుంచి దత్తగిరి మహారాజ్(పెద్దప్ప) 45వ వార్షిక అమరతిథిని పురస్కరించుకుని జహీరాబాద్ నియోజవర్గంలోని ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమానికి కొనసాగుతున్న పాదయాత్ర పల్లకి సేవ సోమవారం జహీరాబాద్ పట్టణానికి చేరుకుంది. పాయదత్రను జహీరాబాద్ పట్టణవాసులు ఘనంగా ఆహ్వానించారు. పట్టణంలోని శాంతినగర్ శివారులోని కైలసగిరి ఆలయానికి పాదయాత్ర పల్లకి సేవ చేరుకోగా భక్తులు పల్లకి సేవను దర్శించుకుని పూజలు నిర్వహించారు. రాత్రికి కైలసగిరి ఆవరణలో లోక కళ్యాణార్థం భజనలు, ప్రవచనాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఝరాసంగం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపలు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), శ్రీ మహంత్ డాక్టర్ సిద్దేశ్వరనందగిరి మహారాజ్‌లు తెలిపారు.

## సిపిఎం పటాన్‌చెరు కార్యదర్శిగా ఎం.డి వాజీద్ అలీ

పటాన్‌చెరు,మార్చి 25,ప్రభాతవార్త: పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో సీపీఎం పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని సీపీఎం పార్టీ పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో జరిగిన ఏరియా కమిటీ సమావేశంలో వాజిద్ అలీని ఏరియా కమిటీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా పెంటయ్య, జయకుమార్‌లు ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు ఏరియా కార్యదర్శిగా ఉన్న నర్సింహారెడ్డిని పార్టీ అన్ని బాధ్యతల నుండి రిలీవ్ చేశారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి వాజీద్ అలీ మాట్లాడుతూ.... పటాన్‌చెరు ప్రాంతంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతానని, పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అరవింద్

**గజ్వేల్, మార్చి 25 (ప్రభాతవార్త):** ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ తెలిపారు. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ప్రవీణ్, నాచారం శేఖర్, ఉపాధ్యక్షులుగా నరేష్, వేముల ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా ప్రణయ్, శివకుమార్, కమిటీ సభ్యులుగా భరత్, సందీప్, ప్రవీణ్, సిద్దార్థ్, మహేష్, ప్రవీణ్, సంపత్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన 15వ మహాసభలో జిల్లా అధ్యక్షుడు అరవింద్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ 1970లో కేరళ రాష్ట్రం త్రివేండ్రం ప్రాంతంలో ఏర్పడిందన్నారు. నాటి నుండి నేటి వరకు నిరంతరం విద్యార్థుల కోసం పనిచేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసినట్లు తెలిపారు.

## కొత్త కాలనీలలో పడకేసిన పారిశుద్ధ్యం

**షాద్‌నగర్, మార్చి 25, (ప్రభాతవార్త) :** దినదిన అభివృద్ధి చెందుతున్న షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో కొత్త కాలనీలు సహితం శరవేగంగా విస్తరిస్తున్నాయి. దీంతో ఆయా కాలనీల్లో పరిశుద్ధ పనులు సరిగ్గా చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది పారిశుద్ధ్యం తీరు. మరి ముఖ్యంగా పట్టణంలోని 7వ వార్డు పరిధిలోని ఈశ్వర్‌కాలనీ అనుబంధ కాలనీలైన ఆనంద్‌కాలనీ, డాక్టర్స్ కాలనీ, ప్రశాంత్ కాలనీల్లో రోడ్లపైనే చెత్త పెరుకుపోవడంతో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఇంటి వెనుక నుంచి వెళ్లే కాలనీల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త పెరుకుపోయింది. ఖాళీ స్థలాల్లో ఇండ్ల మధ్యలో చెత్త ఉండటంతో దోమల బెడద అధికమై రోగాల బారిన పడాల్సి వస్తుందని ఆయా కాలనీ వాసులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికా రులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నారు.



హద్నూర్‌లో నిర్మించిన శ్రీవీరభద్రేశ్వర ఆలయం, వీరభద్రేశ్వరుడి విగ్రహం

## హద్నూర్‌లో వీరభద్రేశ్వర విగ్రహ ప్రతిష్టాపన

### -26, 27న గ్రామంలో హోమాలు, పూజలు

**న్యాల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన(భక్తుల సహకారంతో) శ్రీవీరభద్రేశ్వర ఆలయంలో ఈ నెల 26, 27వ తేదీలలో విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు. 26న ఉదయం 5 గంటల నుంచి నూతన విగ్రహాల ఊరేగింపు, స్థల శుద్ధి, గణపతి పూజ, జలనివాసం, రాత్రికి పుష్పనివాసం పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 27న విగ్రహాల ప్రాణ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులకు రెండు రోజుల పాటు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## దర్గా పరిసరాల్లో చెత్తా చెదారం..పట్టించుకోని అధికారులు



దర్గా వద్ద చెత్తాచెదారం

**కంది, మార్చి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని 8వ వార్డులోని దర్గా పరిసరాల్లో చెత్తపేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్నా అధికారులకు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పదే పదే పేర్కొనే అధికారులు పవిత్రమైన రంజాన్ మాసంలో నిత్యం నిష్టనియమాలతో రోజాలు ఉండే తరుణంలో దర్గా పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు దర్గా పరిసరాలతో పాటు గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలుతీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా బీరప్ప జాతర ఉత్సవాలు



బీరప్పస్వామి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని అంతర్గమ గ్రామంలో బీరప్ప, కామరతులు కళ్యాణ మహోత్సవాలు కనులపర్వంగా నిర్వహించారు. బీరప్పస్వామి జాతరలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు ఎం. భూపాల్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను జాతర నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వెంట జడ్పీటిసి సభ్యులు రాఘవరెడ్డి, ఎంపిపి అధ్యక్షులు మైపాల్‌రెడ్డి, కురుమ సంఘం తాలుకా అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు మల్గొండ, మండల కురుమ సంఘం అధ్యక్షులు సంతు, సంఘం నాయకులు బీరుగొండ, సర్పగొండ, మల్గొండ, అంజిగొండ, సాయిగొండ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనంత పద్మనాభ స్వామి జాతర ఉత్సవాలు



అనంత పద్మనాభస్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

**పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కొనసాగుతున్న అనంత పద్మనాభ స్వామి జాతర ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని తమ్మయిపల్లిలో నిర్వహిస్తున్న మల్లన కళ్యాణోత్సవంలోనూ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్డు ప్రమాదానికి గురైన డాక్య తండాకు చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు మౌనిక రాజును ఎమ్మెల్యే పరామర్శించారు. పొడిచన్‌పల్లి గ్రామానికి సంతోష్‌రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని సంతోష్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పరామర్శించారు. మండలంలో ఆదివారం మిషన్ భగీరథ నీరు సరఫరా కాలేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రతి నిత్యం నీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోవింద్ నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, పాపన్నపేట ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్ ఉన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సిర్దాపూర్, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని అంతర్గామ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి ఇటీవల తిరిగిరాని లోకాలకు చేరిపోయిన విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతర్గామలోని నాయకులు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట జడ్పీటిసి రాఘవరెడ్డి, ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు అంజయ్య, నాయకులు ప్రభాకర్, పవర్ సింగ్, మల్గొండ, సంతు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కోస్గి శ్రీనివాస్

**మునిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** బిఎస్‌పి సదాశివపేట పట్టణ అధ్యక్షులు కోస్గి శ్రీనివాస్ అనుచరులతో(55 మంది)తో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో చేరారు. పార్టీలో చేరిన కోస్గి శ్రీనివాస్, అనుచరులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్‌లో చేరిన మహేందర్, రాజు, సాయి, మల్లేష్, భాగ్య తదితరులను ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పార్టీ ఖండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



బిఆర్ఎస్‌లో చేరుతున్న కోస్గి శ్రీనివాస్



సదాశివపేటలో హోలీ జరుపుకుంటున్న ప్రజలు



సంగారెడ్డిలో బిజెపి నాయకులు...



దౌల్తాబాద్ యువకులు...



న్యాల్‌కల్‌లో రంగులు చల్లుకుంటున్న యువకులు



అల్లాదుర్గంలో యువకులు...



రామచంద్రాపురంలో...



పాపన్నపేటలో...



నాగల్‌గిద్దలో...



గుమ్మడిదలలో హోలీపండుగను జరుపుకుంటున్న దృశ్యం



కొల్చారంలో హోలీ ఆడుతున్న యువకులు..



కుటుంబ సభ్యులతో కలిసి హోలీ జరుపుకుంటున్న సింధూ ఆదర్శ్‌రెడ్డి

# అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

**సిర్దాపూర్, మార్చి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం హోలీపండగను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సిర్గాపూర్‌లో యువజన సంఘాల నాయకులు, ప్రజలు ఒకిరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపుకున్నారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఉట్టికుండను యొవకులు కేరింతలు వేస్తూ ఉట్టిని పగలకొట్టారు. చిన్నా పెద్ద తేగా లేకుండా ఆట పాటలతో ప్రజలు పండగను ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు.

**మునిపల్లి మండలంలో...**

**మునిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** మునిపల్లి మండలంతో పాటు సదాశివపేట పట్టణంలో సోమవారం హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీసంగమేశ్వరస్వామి ఆలయంలో రాచన్న గురుస్వామ ఆధ్వర్యంలో శివమాలాధారణ చేసిన శివస్వాములు బృందం సభ్యులు ఆనందోత్సహాలతో పండగను జరుపుకున్నారు. ఆదివారం రాత్రికి పట్టణంలోని ఆయా కాలనీల్లో కామ దహనం కార్యక్రమాన్ని ప్రజలు కేరింతలు వేస్తూ జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో బాలరాజ్, సంతోష్, ప్రసాద్, రమేష్ ఎంఆర్ఎఫ్, నవ్వుల సంగమేశ్వర్, సుధాకర్, శంకర్, బసవరాజ్, కార్పెంటర్ బస్వరాజ్, సురేష్‌పంతులు, టైలర్ శ్రీనివాస్, రాజశేఖర్, నర్సింలు, మహేష్, వెంకట్, శ్రీవర్ధన్, మధు, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డిలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 25,ప్రభాతవార్త:** హోలి పండుగను సంగారెడ్డిలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వివిద వార్డులలో ఉత్సహ భరిత వాతవరణంలో హోలి పండుగను జరుపుకున్నారు. జిల్లా బార్ ఆసోసియోషన్ ఆధ్వర్యంలో హోలి పండుగ జరుపుకోగా, బిజెపి పట్టణ అధ్యక్షులు ద్వారక రవి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో బిజెపి నాయకులు ఎం. నాగరాజు, కసిని వాసు, దోమల విజయ్‌కమార్, రాచెప్ప, నాగరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి, సందీప్ తదితరులు పాల్గొన్నారు. మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్చి ఆశ్వంత్ ఆధ్వర్యంలో 8వ వార్డులో మోదితో హోలీ సంబరాలు జరుపుకున్నారు. బైపాస్ రోడ్డలో కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో హోలీ పండుగను జరుపుకున్నారు. నాయకులు వెంకటరాజు, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో భోలీ సంబరాలు జరుపుకున్నారు. కార్యాక్రమంలో సభ్యులు గణేష్, అఖిల్, రాహుల్, మహేష్, శ్రీకాంత్, పన్ను తదితరులు పాల్గొన్నారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర మార్చి 25,ప్రభాతవార్త:** హోలి పండుగను హత్నూర మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిద గ్రామాలలో ఉదయం నుండే పిల్లలు, యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హోలి పండుగను జరుపుకున్నారు. అంతకు ముందు సాయంత్రం ఆయా గ్రామాలలో, గ్రామంలో కాముడుని కాల్చారు. యువకులు ఒకరిపై ఒకరు రంగులను చలుకున్నారు. ఉత్సహ భరిత వాతవరణంలో హోలి పండుగను జరుపుకున్నారు. పల్లల కేరింతలతో గ్రామాలలో సందడి కనిపించింది.

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, మార్చి 25,ప్రభాతవార్త:** హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. సోమవారం మండల వ్యాప్తంగా చిన్నా, పెద్ద తేడా లేకుండా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగులు పూసుకొని కేరింతలు కొట్టారు. గ్రామాలలో ఏ వీధిలో చూసిన హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలు చోట్ల హోలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నా పెద్దా కలిసి ఆడుతూ పాడుతూ రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ, పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, మార్చి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ప్రజలు రంగుల పండగ హోలి పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సవాలతో సంబరంగా జరుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా కులమతీలకు అతీతరంగా రాజకీయ పార్టీల నాయకులు రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో యువకులు గ్రామంలోని ప్రధాన కూడళ్లకు చేరుకుని ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ రంగులు చల్లుకున్నారు. పలు గ్రామాల్లో యువకులు కోలాటలు ఆడుతూ మజ్జా ఆడుతూ హోలిని జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో రంగు నీళ్లతో ఏర్పాటు చేసిన ఉట్టిన యువకులు కేరింతలు కొడుతూ ఉట్టిని పగలకొట్టారు.

**మునిపల్లి మండలంలో...**

**మునిపల్లి, మార్చి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం హోలీ పండగను పురష్కరించుకుని రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో చిన్నా పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ రంగుల పండగను పసందుగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రికి ఆయా గ్రామాల్లో కామదహనంను కేరింతలు కొడుతూ జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు రసూల్ పటేల్, మాజీ ఎంపిపి రామిరెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మంతూరి శశికుమార్‌లు మండల ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

**అల్లాదుర్గం మండలంలో...**

**అల్లాదుర్గం, మార్చి 25,ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ప్రజలు హోలీ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, ముస్పారం, బహిరన్‌దిబ్బ, చేవెళ్ల, కాయిదాంపల్లి, వెంకట్‌రావుపేట్, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లో చిన్నా పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంట పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**రామచంద్రాపురం మండలంలో...**

**రామచంద్రాపురం, మార్చి 25, ప్రభాతవార్త:** పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం హోలీ పండగను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకుని హోలీ పండగ వేడుకలను జరుపుకున్నారు. హోలీ పండగను పురస్కరించుకుని రాజకీయ పార్టీల నాయకులు రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ ప్రజలకు కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

**భారతీనగర్ డివిజన్‌లో...**

**రామచంద్రాపురం, మార్చి 25, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సిందూ ఆదర్శరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి హోలీ పర్వదినాన్ని పురష్కరించుకుని రంగులు చల్లుకుని పండగను ఘనంగా జరుపుకున్నారు. డివిజన్ ప్రజలకు కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

**పాపన్నపేట మండలంలో...**

**పాపన్నపేట, మార్చి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో సోమవారం ప్రజలు హోలీ పండగను పురష్కరించుకుని రంగుల చల్లుకుంటూ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాపన్నపేటలో యువకులు డప్పు చప్పుళ్ల, బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా గ్రామంలోని పురవీధులు గుండా తిరిగాడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని పండగను పసందుగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు పండగను ప్రశాంతంగా జరుపుకునేలా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.



సిర్గాపూర్‌లో హోలీ సంబరాలు జరుపుకుంటున్న ప్రజలు

**కొల్చారంలో...**

**కొల్చారం, మార్చి25 ప్రభాతవార్త:** సోమవారం కొల్చారంలో అఖిలపక్ష నేతలు, యువత, చిన్నారులు తారతమ్య బేధం లేకుండా కులమతాలకు అతీతంగా హోలీవేడుకల్లో పాల్గొని జోష్‌ఫుల్‌గా చిన్న పెద్ద ఆడుతూ రంగులు చల్లుకున్నారు. ఉదయం నుండే గ్రామంల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ హోలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఆదివారం రాత్రి పలుచోట్ల కామ దహనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

**గుమ్మడిదల మండలంలో...**

**గుమ్మడిదల, మార్చి25 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం హోలీ పండుగ సందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సంతోషంగా వివిధ రకాల రంగులను చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ పండుగ సంబరాలు నిర్వహించుకున్నారు. హోలీ పండుగ స్నేహ, ఆత్మీయ, బంధు, బంధాలకు వారధి. ఎంతో ఉత్సాహంతో ఒకరికి ఒకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, మార్చి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పేద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేడు కుప్పానగర్‌లో ఎల్లమ్మ జాతర

**ఝరాసంగం, మార్చి 25, ప్రభాతవార్త:** మండలంలోని కుప్పానగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 30వ జాతయ ఉత్సవాలను ఘనంగ జరుపుకునేందుకు తగు ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. మంగళవారం అమ్మవారికి నిత్య పూజలతో పాటు అభిషేకం, రాత్రికి బోనాల ఊరేగింపు, ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్ర నాటకం రెండవ భాగం ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## నాలుగు కుటుంబాలలో విషాదాన్ని నింపిన కోవాలెంట్ లాబొరెటరీస్ ప్రమాదం

**హత్నూర మార్చి 25: ప్రభాతవార్త:** పొట్టచేత పట్టుకొని వస్తున్న కార్మికుల కుటుంబాలలో కొన్ని పరిశ్రమలు చెరిగిపోని విషాదాలను మిగులుస్తున్నాయి. హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామపరిధిలోని కోవాలెంట్ లాబొరెటరీస్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ నలుగురు కార్మికుల కుటుంబాలలో అంతులేని విషాదాన్ని నింపింది. పరిశ్రమలో ఈనెల 5న జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికులు చికిత్స పొందుతూ నలుగురు మృతి చెందారు. యాజమాన్యం నిర్లక్ష్యం, అజాగ్రత్తలతో, కార్మికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని బాదితుల కుటుంబీకులు, బంధువులు ఆరోపిస్తున్నారు. లాభాలపై చూపే, ఆసక్తి కార్మికుల శ్రేయస్సుపై దృష్టిసారించడంలేదని వారు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నప్పటికి, రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ అధికారులు, ప్రమాదాలు జరిగినప్పుడే మినహ, ఇతర సమయాలలో కనిపించరని పలువురు ఆరోపిస్తున్నారు. సమాయనుసారంగా తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు మొద్దు నిద్రలో ఉండటంతో, యాజమాన్యం కూడ కార్మికుల సేఫ్టీపై పట్టనట్లు వ్యవహరిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. ఈనెల 5న, గుండ్లమాచునూర్ గ్రామం పరిధిలోని కోవాలెంట్ పరిశ్రమలోని డి బ్లాక్‌లో జరిగిన ప్రమాదంలో హత్నూర గ్రామానికి చెందిన కెమిస్ట్రి వినోద్‌కుమార్ (26) చికిత్స పొందుతూ ఈనెల 6న మృతి చెందాడు. మరో ముగ్గురు కార్మికులు 90శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతుండగా, జార్ఖండ్ రాష్ట్రాం గ్రామ్‌శిర్ గ్రామం, రాణిగ్రామ్ సాహెబ్‌గంజ్ జిల్లాకు చెందిన, కార్మికుడు లాల్ బాబు తూరీ(37) చికిత్స పొందుతూ ఈనెల 7న మృతి చెందాడు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు కార్మికులు చికిత్స పొందుతుండగా ఈనెల 8న ఫాదర్ మారండి మృతి చెందాడు. స్వాధీన్ రాజ్‌మల్ ఈనెల 22న మృతి చెందాడు. కోవాలెంట్ పరిశ్రమలోని డిబ్లాక్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. హత్నూర గ్రామానికి చెందిన కెమిస్ట్రి వినోద్‌కుమార్ ప్రమాద విషయాన్ని పరిశ్రమ యాజమాన్యం గోప్యంగా ఉంచి, మరుసటి రోజు సమాచారం ఇవ్వడంపై కుటుంభీకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుని కుటుంభానికి న్యాయం చేయాలని, కోవాలెంట్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతు మృతుని కుటుంభీకులు, గ్రామస్థులు, వివిద సంఘాల నాయకులు సంగారెడ్డి, నర్సాపూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే. స్థానికేతర కార్మికులు ప్రమాదాలలో మృతి చెందితే వారికి చెల్లించే నష్టపరిహారంలో పరిశ్రమ యాజమాన్యం వివక్ష చూపుతుందని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు.




గుండ్లమాచునూర్ గ్రామం పరిధిలోని కోవాలెంట్ పరిశ్రమ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సంస్కృత ఆంధ్ర పండితుడు ప్రభాకర్ శర్మ

## గీతాభవన్‌లో ఘనంగా వేడుకలు...

**రామాయంపేట, మార్చి 25, ప్రభాతవార్త :** మూడు దశాబ్దాల క్రితం రామాయంపేట పట్టణంలో నిర్మితమైన గీతాభవన్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నగర సంకీర్తనతో ప్రారంభమైన వేడుకలు సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని సీతయ్య గుడి సమీపంలో ఏర్పాటైన ఈ ఆలయంలో భక్తులు ప్రతి నిత్యం పారాయణం చేస్తున్నారు. కాగా 30వ వార్షికోత్సవ సందర్భంగా ఉత్సవ వేడుకలను నిర్వాహకులు ఘనంగా చేస్తున్నారు. సంస్థ ప్రతినిధులు తొడుపునూరి చంద్రమౌళి, కూర అంజయ్య, బల్ల రాజయ్య పాల్గొన్నారు. అంతకుముందు రామకోటి జపా లిఖిత ప్రచారకులు కృష్ణనందస్వామిని ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్కృత ఆంధ్ర పండితుడు దోర్బల ప్రభాకర్‌శర్మ, గుండు సత్యనారాయణ, దోర్బల కుమార్‌శర్మ పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

**జహీరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** హోలి పండగను సోమవారం పట్టణంలోని ఆయా కాలనీలలో ఘనంగా జరుపుకున్నారు. వసంత్ విహార్ కాలనీలో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీసందర్భంగా పట్టణంలో మద్యం అమ్మకాలు ఊపందుకున్నాయి. యువత మద్యం తాగి చిందులు వేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఆయా కాలనీల్లో డీజే సౌండ్‌లు పెట్టుకుని నృత్యాలు చేశారు. వసంత్ విహార్ కాలనీలో కాలనీ అధ్యక్షులు గౌనికాడి విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు పండగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ సందర్భం గా కాలనీ వాసులకు భోజన సదుపాయల ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి కామ దహనం చేశారు.